
సండే బాత్

# ఐటీ కంపెనీలో 11 వేల మంది అవుట్

## లేఆఫ్స్ ప్రకటన.. త్వరలో మరిన్ని

మహా: ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ కన్సల్టింగ్ సేవల సంస్థ.. ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీ అసెంచర్ సడెన్ షాక్ ఇచ్చింది. ఏకంగా 11 వేల మందికిపైగా ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ ఉద్యోగులు ఇందులో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ కంపెనీ తన చివరి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించింది. ఈ సందర్భంగానే లేఆఫ్స్‌పైనా ప్రకటన చేసిన సంస్థ.. రానున్న రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. అసెంచర్ అనేది.. ఐర్లాండ్‌లోని డబ్లిన్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. భారత్‌లోనూ దాదాపు సగం మంది వరకు తమ ఉద్యోగులు ఉన్నారు. ఈ కంపెనీ సెప్టెంబర్ ఆగస్ట్ ఆర్థిక సంవత్సరాన్ని ప్రకటిస్తుంటుంది. ఈ క్రమంలోనే జూన్ సెప్టెంబర్ క్వార్టర్ ఫలితాల్ని ప్రకటించగా.. అదే రోజున లేఆఫ్స్‌పైనా ప్రకటన చేసింది.



## ఆసియా కప్ చరిత్రలో
# నెవ్వర్ బిఫోర్ ఫైట్
## ఫస్ట్ టైమ్ ఇండియా వర్సెస్ పాక్
### హై ఓల్టేజ్ మ్యాచ్ పై సర్వత్రా ఉత్కంఠ

**మహా:** దుబాయ్ వేదికగా ఆదివారం జరిగే ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ పైనే అందరి కళ్ళున్నాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమిండియా ఢీ అంటే ఢా అంటోంది. ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతున్న ఈ ఫైనల్‌కు చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. సాధారణంగానే భారత్ వర్సెస్ పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటే క్రికెట్ వరల్డ్‌లో యమ క్రేజ్ ఉంటుంది. అలాంటిది ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్, అందులోనూ ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు దేశాల రాజకీయ, భౌగోళిక పరిస్థితులు హీటెక్కన నేపథ్యంలో జరుగుతున్న మెగా ఫైట్. అంతేకాదు, ఆసియా కప్‌లో భారత్ పాకిస్థాన్ కలిసి ఇంత వరకు ఫైనల్‌లో ఆడలేదు.

మిగతా 2లో


Follow: @ANNTELUGU

ANN తెలుగు

28-09-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 294 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM





## ఎంపీ ఈటల గెలుపు వెనుక ఓటు చోరీ

- దీనిపై బండి సంజయ్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించలేదు
- ఓట్ చోరీ అంశంపై ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నాం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

వివరాలు 2లో



# పదేళ్లలో గ్రూప్-1 నిర్వహించలేదు



## ప్రశ్నాపత్రాలు పల్లీబఠాణీలుగా జిరాక్స్ సెంటర్లలో లభించాయి

- ఉద్యోగాలు ఇస్తుంటే కొంతమంది కడుపుమంటతో చేయని ప్రయత్నాలు లేవు
- ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని గ్రూప్ 1 ఉద్యోగులు తీర్చిదిద్దాలి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో మీ పాత్ర ఉండాలని సూచన
- గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన సీఎం

**హైదరాబాద్, మహా:** కొత్తగా గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. "తెలంగాణ భవిష్యత్ నిర్మాణ బాధ్యత మీ చేతుల్లో ఉంది. ఒక బాధ్యతతో వ్యవహరించండి. మనమంతా కలిసి తెలంగాణను దేశానికి ఒక మోడల్‌గా నిలబెడదాం" అని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ప్రజా పాలన కొలువుల పండుగలో భాగంగా టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1లో ఎంపికైన 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..'గ్రూప్ 1 కు ఎంపికైన అభ్యర్థుల భుజాలపై తెలంగాణ భవిష్యత్తు పునర్నిర్మాణ బాధ్యత ఉంది. ఇదొక గొప్ప అవకాశం. బాధ్యతతో వ్యవహరించి నియామకాలు చేపట్టాం.

మిగతా 2లో

## విజయ్ సభలో
# తొక్కిసలాట
## తమిళనాడులో పెనువిషాదం

39 మంది మృతి.. మరో 50 మందికి గాయాలు

సభ జరుగుతుండగా విజయ్ ను చూసేందుకు ఎగబడ్డ అభిమానులు

ప్రధాని మోదీ, సీఎం స్టాలిన్ సంతాపం



**చెన్నై, మహా :** తమిళనాడులో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. టీవీకే అధినేత విజయ్ కరూర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి సంఖ్య 40కి చేరగా.. గాయపడిన వారి సంఖ్య 50కి పెరిగినట్లు సమాచారం. గాయపడినవారికి కరూర్లోని ఆస్పత్రిలో చికిత్స జరుగుతోంది. కాగా.. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. విజయ్ కార్నర్ మీటింగ్ కు 10 వేల మందికి అనుమతి తీసుకోగా, మీటింగ్ లక్ష మందికి తరలిరావడంతోనే సమస్య ఏర్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. నిర్వాహకులు నిబంధనలను అతిక్రమించడం వల్లే ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిపారు. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది.

మిగతా 2లో



## ఆయనసలు నాయకుడే కాదు

పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై ఈటల స్పందన

వివరాలు 2లో

# మూసీ మహోగ్రరూపం
## అంతకంతకు పెరుగుతున్న వరద

- చిక్కుకుపోయిన 11 మందిని రక్షించిన హైడ్రా
- 13 ఫీట్ల ఎత్తులో పారుతున్న నది.. 30 ఏళ్ల తర్వాత భారీగా ప్రవాహం
- ఎంజీబీఎస్‌కు నిలిచిపోయిన బస్సుల రాకపోకలు



02

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.4 | 162 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.4 | 162 |
| రిటైల్ గుడ్డు ధర | 5.72 | 171.72 |

తెలంగాణకు రూ.15,279 కోట్ల

## పెట్టుబడులు

- టూరిజంతో 50వేల మందికి ఉపాధి
- వరల్డ్ టూరిజం కాంక్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రి జూపల్లి కృష్ణారావును అభినందించిన సీఎం

02




## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

23 మంది ఐపీఎస్ లు, ఆరుగులు ఐఏఎస్‌లకు స్థానచలనం

### హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్

హోం శాఖ కార్యదర్శిగా సీవీ ఆనంద్.. ఇంటలీజెన్స్ చీఫ్ గా విజయ్ కుమార్

**హైదరాబాద్, మహా :** పరిపాలనా సంస్కరణలు, శాంతిభద్రతల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు ఐఏఎస్, 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్టీసీ ఎండీగా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న వీసీ సజ్జనార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎండీగా మరో ఐపీఎస్ అధికారి నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇక సజ్జనార్ నాలుగేళ్ల తర్వాత యూనిఫాం వేసుకోనున్నారు.

మిగతా 2లో





## సద్దుల బతుకమ్మ ఎప్పుడు..?

సోమవారమా..? మంగళవారమా..?

భిన్నంగా అర్చకుల అభిప్రాయాలు

వివరాలు 2లో





బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,14,440 |
| 22 క్యారెట్ | 1,04,900 |
| సిల్వర్ (కేజీ) | 1,40,000 |







# పదేళ్లలో గ్రూప్-1 నిర్వహించలేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఒక గొప్ప లక్ష్యంతో ముందుకు వెళుతోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలన్న లక్ష్య సాధనలో మీ వంతు పాత్ర పోషించాలి. గుజరాత్ మోడల్ అనో, ఇంకేదో అనో కాదు. మన పోటీ దేశంతోనే కాదు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణను తీర్చిదిద్దాలి. అందుకు కంకణబద్ధులై పనిచేయండి. ఉద్యోగంలో చేరిన కొత్తలో గరం, గరంగా ఉండి, తర్వాత నరం, నరంగా మారి క్రమేణా బేషరంగా మారుతారన్న నానుడి తప్పు అని నిరూపించే బాధ్యత మీపై ఉంది. ఒక నిరుపేద, నిస్సహాయుడు మీవద్దకు వచ్చినప్పుడు వారికి సేవ చేసే విషయంలో మీ తల్లిదండ్రులు గుర్తుకు రావాలి. మీరంతా నిన్నటి వరకు నిరుద్యోగ యువకులు. ఈ రోజు నుంచి ఆఫీసర్లు. అఫీసర్లకు ఎంతో బలం ఉంది. మీ భవిష్యత్తుకు అది గ్రీన్ చానెల్. మీ భవిష్యత్తును తీర్చిదిద్దాలని రూపాయి, రూపాయి కూడబెట్టి మీకోసం సర్వం త్యాగం చేసిన మీ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. ఉద్యోగులెవరైనా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి జీతాల్లో 10 శాతం కోత పెట్టి తల్లిదండ్రుల ఖాతాల్లో వేసే చట్టం తెస్తాం. గ్రూప్ 1 ఉద్యోగం సాధించడానికి 3 లక్షలకుపైగా అభ్యర్థులు పోటీ పడితే అందులో 562 మంది ఎంపికయ్యారు. మీలో ఉన్న నైపుణం, చైతన్యం, పట్టుదల కారణంగా మీరు తెలంగాణ



అభివృద్ధికి భాగస్వామ్యులయ్యారు. అని సీఎం అన్నారు.

### నాడు ఆలోచన చేయలేదు

ఉమ్మడి రాష్ట్రంలో 2011 లో గ్రూప్ 1 నిర్వహిస్తే ఆ తర్వాత గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించాలన్న ఆలోచన చేయలేదు. ఏ ఆకాంక్ష కోసం తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామో, గడిచిన పదేండ్లలో ఆ ఆకాంక్ష నెరవేరలేదు. తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం వల్ల సాధించిన తెలంగాణ ఒక కుటుంబ ప్రయోజనం కోసం కాదు. పెద్ద పెద్ద ఉద్యోగాలను నియమించే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చిన్న చిన్న హోదాల్లో ఉన్న వారిని నియమించడమే కాకుండా ఆ రోజు ప్రశ్నాపత్రాలు పల్లీబఠాణీలుగా జిరాక్స్ సెంటర్లలో లభించే విధంగా పోటీ పరీక్షలను అపహాస్యం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ కన్నా ఉన్నతంగా ఉంచాలని కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. అది నచ్చని కొంతమంది కడుపుమంటతో చేయని ప్రయత్నాలు లేవు. ఉద్యోగాలను అమ్ముకున్నారని అపవాదు వేశారు. నేను, మంత్రివర్గ సహచరులం మంచి చేయాలన్న ఒక సంకల్పంతో పనిచేశాం. ఆరోపణలు చేసినప్పటికీ ఓపికతో దిగమింగుకున్నాం. డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సమయంలో కూడా అంత ఆందోళన చెందలేదు. కానీ గ్రూప్ 1 కోసం ఆందోళన చెందా. ఒక మంచి సంకల్పంతో పని చేసినప్పుడు లక్ష్యం ముందుండాలి తప్ప మరొకటి కాదు'' అని సీఎం రేవంత్ ఉద్ఘాటించారు.

## విజయ్ సభలో తొక్కిసలాట

### తమిళనాడులో పెనువిషాదం

39 మంది మృతి.. మరో 50 మందికి గాయాలు

సభ జరుగుతుండగా విజయ్ ను చూసేందుకు ఎగబడ్డ అభిమానులు

ప్రధాని మోదీ, సీఎం స్టాలిన్ సంతాపం



(మొదటిపేజీ తరువాయి)

దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు.

**ప్రధాని మోదీ సంతాపం..**

తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. ''కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**సీఎం దిగ్భ్రాంతి..**

ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ''కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నా'' అని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఎప్పుడు..?

**సోమవారమా..? మంగళవారమా..?**

**భిన్నంగా అర్చకుల అభిప్రాయాలు**

**వరంగల్, మహా :** తెలంగాణలో అత్యంత ప్రాధాన్యమైన పండుగల్లో బతుకమ్మ ముఖ్యమైంది. ప్రకృతిని గౌరమ్మగా పూజించే ఈ పండుగకు సద్దుల బతుకమ్మ ముఖ్య ఘట్టంగా పరిగణిస్తారు. ఈసారి సద్దుల బతుకమ్మ ఎప్పుడు జరుపుకోవాలన్న దానిపై అర్చకుల అభిప్రాయాలు భిన్నంగా రావడంతో ప్రజల్లో కొంత గందరగోళం నెలకొంది. ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం సద్దుల బతుకమ్మ విషయంలో గందరగోళం నెలకొంది. దీనిపై వరంగల్ భద్రకాళి గుడి ప్రధానార్చకుడు శేషు శర్మ మాట్లాడుతూ.. "సద్దుల బతుకమ్మను అష్టమి రోజునే జరుపుకోవాలి. ఈ సంవత్సరం సోమవారం అంటే సెప్టెంబర్ 29వ తేదీన మధ్యాహ్నం అష్టమి తిథి మొదలవుతుంది. మంగళవారం ఉదయం కూడా అష్టమి కొనసాగుతుంది. కాబట్టి సూర్యోదయానికి ఏ తిథి ఉంటుందో అదే ముఖ్యమని శాస్త్రం చెబుతోంది. అందువల్ల మంగళవారం.. 30న సద్దుల బతుకమ్మ జరపడం శ్రేష్ఠం" అని వివరించారు.



## ఆయనసలు నాయకుడే కాదు

**పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై ఈటల స్పందన**

**హైదరాబాద్, మహా :** ఓట్ చోరీతోనే మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ గెలిచారంటూ పీసీసీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై ఈటల ఘాటుగా స్పందించారు. ఓట్ చోరీ ఎవరు చేశారనేది ప్రజలకు తెలుసని అంటూనే తనపై ఆరోపణలు చేసిన వ్యక్తి అసలు నాయకుడే కాదని అన్నారు. నేనెలా గెలిచాను, నాకు ప్రజలు ఎలా ఆదరించారనేది సమాజం మొత్తానికి తెలుసన్నారు. పీసీసీ చీఫ్ చేసిన ఆరోపణలపై పస ఉంటే ఏమైనా మాట్లాడొచ్చు, అసలే పస లేనప్పుడు ఏమని మాట్లాడాలని కొట్టి పారేశారు. ఆయన నాయకుడని నేను భావించడం లేదు., నాయకుడే కానప్పుడు ఆయన ఏం మాట్లాడినా విలువ లేదు, విలువ లేని వ్యక్తి చేసిన కామెంట్ పై మాట్లాడటం వృధా అని వ్యాఖ్యానించారు. మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను మీరు నమ్ముతున్నారా అని మీడియాను ప్రశ్నించిన ఈటల అసలు ప్రజలు నమ్ముతున్నారని మీరు భావిస్తున్నారా అని అడిగారు. ప్రజలు విశ్వసించని నాయకుడు, ప్రజలు విశ్వసించని మాటలను అసలు పరిగణనలోకి తీసుకోవద్దన్నారు. నేనెవరికీ భయపడను, నేనెప్పుడూ స్ట్రేట్ ఫార్వర్డ్ గా ఉంటా, ఎన్నో పనులు ప్రజల కోసం చేస్తున్నా, ఇంకా చేస్తూనే ఉంటా, అయితే నేను చేసిన పనులను ఎక్కువగా చెప్పుకోను ఇది నా మనస్థత్వం అని అన్నారు. నేను ప్రజల కోసం పని చేసే వ్యక్తిని పార్టీల పరంగా పనులను చేయాలని అనుకోను, పార్టీల పరంగా విమర్శలూ చేయనని అన్నారు.

## మూసీ మహోగ్రరూపం

### అంతకంతకు పెరుగుతున్న వరద

చిక్కుకుపోయిన 11 మందిని రక్షించిన హైడ్రా

13 ఫీట్ల ఎత్తులో పారుతున్న నది.. 30 ఏళ్ల తర్వాత భారీగా ప్రవాహం

ఎంజీబీఎస్‌కు నిలిచిపోయిన బస్సుల రాకపోకలు



**హైదరాబాద్, మహా:** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. యాదాద్రి భోంగిర్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో వరదలు సృష్టించి, గ్రామాలు, రోడ్లు, పంటలు మునిగిపోయాయి. హైదరాబాద్‌లోని ఐఎండీ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురవచ్చని హెచ్చరించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ మూసీ నది ఉప్పొంగి ప్రళయాందోళన సృష్టించింది. రిజర్వాయర్లు నిండిపోవడంతో గేట్లు ఎత్తివేయాల్సి రావడం, రహదారులు మునిగిపోవడం, వంతెనలు మూసివేయడం, వందలాది వాహనాలు నిలిచిపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చింది. ముఖ్యంగా ఎంజీబీఎస్‌లో వరదనీరు చొచ్చుకుపోవడంతో రాష్ట్ర రవాణా వ్యవస్థ తాత్కాలికంగా స్తంభించింది. వేలాది ప్రయాణికులు చిక్కుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యరాత్రి సమీక్షించి, ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను బయటకు తీసుకురావాలని, పునరావాస చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

**30 ఏళ్ల తర్వాత అత్యంత భారీగా మూసీ ప్రవాహం..**

ఇక హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లు నిండిపోయి, గేట్లు తెరిచి 17,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇది మూసీ నదిని మరింత ఉగ్రరూపం దాల్చేలా చేసింది. యాదాద్రి భువనగిరిలో జూలూరురుద్రవల్లి వద్ద నది ఉగ్రంగా ప్రవహిస్తూ, బ్రిడ్జలపై నుండి పోతుండటంతో పోచంపల్లిబీబీనగర్ రోడ్డు మూసివేశారు. వలిగొండ మండలంలో సంగెం భీమలింగం వద్ద రోడ్లు, పంటలు మునిగాయి. చౌటప్పల్‌భువనగిరి మార్గం మునిగిపోయింది. వేములకొండలక్ష్మీపురం బ్రిడ్జ పూర్తిగా మూసివేశారు. నల్గొండలోని సోలిపేట వంటి గ్రామాల్లో ప్రజలు భయంభయంతో ఉన్నారు. మూసీ ప్రాజెక్ట్ 4.60 టీఎంసీ సామర్థ్యంతో 42 గ్రామాలకు నీటినందిస్తుంది. కానీ ఇప్పుడు మొత్తం 20 గేట్లలో 17 గేట్లు తెరిచి 17,000 క్యూసెక్కు నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. నీటిపారుదల అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. 13 ఫీట్ల ఎత్తులో పారుతున్న మూసీ నది ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద 13 ఫీట్ల ఎత్తులో పారుతుండగా.. 30 ఏళ్ల తరువాత అత్యంత భారీగా మూసీ ప్రవాహం వచ్చింది.

## తెలంగాణకు రూ.15,279 కోట్ల పెట్టుబడులు

### టూరిజంతో 50వేల మందికి ఉపాధి

వరల్డ్ టూరిజం కాంక్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి..

మంత్రి జూపల్లి కృష్ణారావును అభినందించిన సీఎం



**హైదరాబాద్:** తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా టూరిజంకు ఒక్క పాలసీ లేదని, తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత టూరిజంకు ప్రత్యేక పాలసీ తీసుకువచ్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. టూరిజం కాంక్లేవ్‌లో తెలంగాణకు రూ.15,279 కోట్ల పెట్టుబడులతోపాటు 50 వేల మంది ఉపాధికి సంబంధించి ఒప్పందాలు జరిగాయి. మొత్తం 30 ప్రాజెక్టులకు సంబంధించి రూ.15,279 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. ఈ పెట్టుబడులతో 19,520 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు రాబోతున్నాయని, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుందని, మొత్తం 50,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగబోతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ పెట్టుబడులతో 10,000 కొత్త హోటల్ గదులు, థీమ్ పార్కులు, ఫిలిం టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్స్ అభివృద్ధితో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావును అభినందించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదని, ఇది ఒరిజినల్ సిటీ అని, నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోందని అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి లాభాలు పొందాలని పెట్టుబడిదారులకు సూచించారు. ఇండియా పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్నప్పుడు కూడా హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించామని గుర్తు చేశారు. శాంతిభద్రతల విషయంలో తెలంగాణ సురక్షితమైన ప్రదేశమని, మీ పెట్టుబడులకు ఇక్కడ రక్షణ ఉంటుందని హామీ ఇచ్చారు.





## ఎంపీ ఈటల గెలుపు వెనుక ఓటు చోరీ

- దీనిపై బండి సంజయ్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించలేదు
- ఓట్ చోరీ అంశంపై ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నాం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు చోరీ ఉందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటు చోరీ తోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారని వ్యాఖ్యానించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడారు. ఓటు చోరీ జరిగిందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు.

**రాహుల్ ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలి..**

ఓటు చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. ఓటు చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు. ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని కామెంట్స్ చేశారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

### 23 మంది ఐపీఎస్ లు, ఆరుగులు ఐఏఎస్‌లకు స్థానచలనం

(మొదటిపేజీ తరువాయి)

తాజాగా బదిలీల్లో భాగంగా ఆయన్ను రేవంత్ సర్కార్ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా కీలక పోస్టులోకి పంపింది. ప్రస్తుతం హైదరాబాద్ సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగానికి చీఫ్‌గా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్‌ను నియమించారు. అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా విక్రమ్ సింగ్ నియమితులయ్యారు. హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, అడిషనల్ సీపీ (శాంతిభద్రతలు)గా తసఫీర్ ఇక్బాల్ బదిలీ అయ్యారు. వెస్ట్ జోన్ డీసీపీగా అనురాధ, సిద్దిపేట సీపీగా విజయ్ కుమార్, నారాయణ పేట్ ఎస్పీగా వినీత్ బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌దా సందీప్ కుమార్ ఝా స్థానంలో హరితను నియమించారు. హోంశాఖ స్పెషల్ సెక్రటరీగా సందీప్ కుమార్ ఝాకు బాధ్యతలు అప్పగించారు. రవాణా శాఖ కమిషనర్‌గా రఘునందన్ రావు నియమితులయ్యారు. వ్యవసాయ శాఖ కార్యదర్శిగా సురేంద్ర మోహన్‌కు బాధ్యతలు కట్టబెట్టారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన సజ్జనార్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా 2021 ఆగస్టులో బాధ్యతలు స్వీకరించారు. ఆయన నేతృత్వంలో నష్టాల్లో ఉన్న సంస్థను తిరిగి లాభాల వైపు మళ్లించడానికి, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సేవలను మెరుగుపరచడానికి అనేక కీలక సంస్కరణలు, కార్యక్రమాలు చేపట్టారు. తాజాగా ఆయన మరోసారి యూనిఫాం పోస్టులోకి బదిలీ అయ్యారు. ఇక తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులైన సంగతి తెలిసిందే. ఈ నెలాఖరుకు ప్రస్తుత డీజీపీ జితేందర్ పదవీ విరమణ చేయనుండగా ఆయన స్థానంలో శివధర్ రెడ్డి డీజీపీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం శివధర్ రెడ్డి ఇంటలీజెన్స్ చీఫ్ గా కొనసాగుతున్న విషయం తెలిసిందే.



## ఆసియా కప్ చరిత్రలో నెవ్వర్ బిఫోర్ ఫైట్

### ఫస్ట్ టైమ్ ఇండియా వర్సెస్ పాక్

హై ఓల్టేజ్ మ్యాచ్ పై సర్వత్రా ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

ఇరు జట్లు ఫైనల్‌లో తలపడటం ఇదే తొలిసారి కావడంతో ఇది నెవ్వర్ బిఫోర్ ఫైట్ అని చెప్పవచ్చు. అలాంటి హై ఓల్టేజీ మ్యాచ్ ఆదివారం జరగనుండగా, భారత క్రికెట్ అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

**ఫుల్ ఫామ్ లో టీమ్ ఇండియా**


ప్రస్తుత ఆసియా కప్2025 టోర్నీలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా వరుస విజయాలతో అద్భుతమైన ఫామ్‌తో కొనసాగుతోంది. ఇప్పటికే గ్రూప్ స్టేజ్‌లో పాక్‌ను చిత్తు చేసిన భారత్ సూపర్ 4లో కూడా దాయాదికి స్ట్రోక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు ఇదే భారత్ పాక్ ఫైనల్‌లో ముచ్చటగా మూడోసారి తపపడటం గమనార్హం. ఈ క్రమంలో ఈసారి రివేంజ్ తీర్చుకోవాలి అని పాక్ ఉవ్విళ్లూరుతోంది. ఫైనల్‌లో పాక్‌ను చిత్తుచేసి తొమ్మిదోసారి కప్‌ను కైవసం చేసుకోవాలని భారత్ సమయాత్తమవుతోంది. ఆసియా కప్ 1984 ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు భారత్ 8 సార్లు, శ్రీలంక 6 సార్లు, పాక్ 2 సార్లు టైటిల్ గెలిచాయి. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ మూడు దేశాలు ఎన్నిసార్లు తలపడినా భారత్ పాక్ ఫైనల్ మాత్రం ఎప్పుడూ జరగలేదు. రెండు జట్లు సెమీస్ వరకు, సూపర్ ఫోర్ వరకు మాత్రమే తలపడ్డాయి. కానీ ఫైనల్ పోరాటం మాత్రం ఇంతవరకు ఇరు జట్ల మధ్య జరగకపోవడం గమనార్హం. ఈ క్రమంలో సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరిగే టైటిల్ పోరు తొలి భారత్ వ్స్ పాక్ ఫైనల్‌గా చరిత్ర సృష్టించబోతోంది.

# స్థానిక ఎన్నికలు వాయిదా వేయండి

## గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉంటే జీవో ఇవ్వడం సరికాదు

## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ

## విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉందని, అలాంటప్పుడు జీవో ఎలా జారీ చేస్తారని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గవర్నర్ నిర్ణయంపై స్పష్టత వచ్చిందా అని అడిగిన కోర్టు ఎలాంటి సమాచారం లేనప్పుడు జీవో ఎలా జారీ చేస్తారని నిలదీసింది. స్థానిక సంస్థలకు హైకోర్టు గడువు ఇచ్చింది కాబట్టి జీవో జారీ చేస్తామనడం సరైంది కాదని స్పష్టం చేసింది. అవసరమైతే స్థానిక ఎన్నికలను వాయిదా వేయండని హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ లోగా పూర్తి చేయాలని గతంలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంగారి మాధవరెడ్డి హైకోర్టులో శనివారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని నిబంధనలు ఉన్నప్పుడు బీసీలకే 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం ఏమటని పిటిషనర్ అభ్యంతరాన్ని లేవనెత్తారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని మాధవరెడ్డి తన పిటిషన్ లో హైకోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారణ చేపట్టేందుకు జస్టిస్ అభినందన్ కుమార్ శావిలి, జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం అంగీకారం తెసలిపింది. దీంతో ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలను వినిపించగా పిటిషనర్ తరపున మయూర్ రెడ్డి, చిక్కుడు ప్రభాకర్ లు వాదనలను వినిపించారు. నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఎన్నికల కమిషన్ ను హైకోర్టు ప్రశ్నించగా, తాము సిద్ధంగా ఉన్నట్లు కోర్టుకు తెలిపిన ఎన్నికల కమిషన్, ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని కోర్టుకు ఎన్నికల కమిషన్ తెలిపింది, నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఈ పిటిషన్లను విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఇందుకోసం అసెంబ్లీలో బిల్లు చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపించడం జరిగిందని, బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండటంతో చేసేదేమీ లేక జీవో జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఏజీ కోర్టుకు తెలిపారు. అయితే గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు జీవో ఎలా జారీ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటవద్దన్న సుప్రీంకోర్టు తీర్పు ఉంది కదా ఎలా చేశారని ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలనుకున్నప్పుడు మరో 10 రోజులు వాయిదా వేసుకోవచ్చని హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. ఏ విషయం స్పష్టం చేయాలని ఆదేశించిన కోర్టు విచారణను అక్టోబర్ 8 వ తేదీకి వాయిదా వేసింది.

**జీవో ఎలా జారీ చేస్తారు? :**

పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏను సవరిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేశారని, అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశంపై జీవో ఎలా జారీ చేస్తారని హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంటే జీవో జారీ చేయొచ్చు అని ఏజీ కోర్టుకు తెలిపారు. అలా జీవో జారీ చేయొచ్చని ఏవైనా తీర్పులు ఉంటే చూపించాలని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది.

**ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా విచారిస్తాం**

హైకోర్టు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నిర్ణయం చెప్పేందుకు తమకు రెండ్రోజుల సమయం కావాలని ఏజీ కోరగా న్యాయస్థానం అనుమతిచ్చింది. అక్టోబరు 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా? అని తెలంగాణ ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను అక్టోబరు 8కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.



# బీసీల నోటికాడి ముద్ద లాగొద్దు

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు వ్యతిరేకించలేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల కేటాయిస్తూ జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో మరోసారి బీసీ రిజర్వేషన్ల వివాదం చెలరేగుతోంది. బీసీలకు రిజర్వేషన్లు కేటాయించడం సరికాదంటూ హైకోర్టులో రెండు పిటిషన్లు వేశారు. దీనిపై విచారణను అక్టోబర్ 8కి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. అయితే.. ఈ బీసీ రిజర్వేషన్ల అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆయన శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రతిపాదనలను గవర్నర్లు, రాష్ట్రపతి ఒక వేళ పెండింగ్‌లో పెడితే.. ఆ ప్రతిపాదనలు అమలు చేసుకోవచ్చని, చట్టం ప్రకారమే నేడు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 రిజర్వేషన్ల జీవో వచ్చినట్లు తెలిపారు. తాము 10 శాతం ఈడబ్యూఎస్ రిజర్వేషన్లు కేంద్రం ఇచ్చినప్పుడు ఎవరిని కూడా వ్యతిరేకించలేదని, అందరికీ న్యాయం జరగాలని కోరుకున్నామని కీలక వ్యాఖ్యలు చేశారు. బలహీన వర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై

# విచారణకు షెడ్యూల్

## రేపటి నుంచి విచారణలు ప్రారంభం

## క్రాస్ ఎగ్జామినేషన్ దశలో న్యాయవాదుల కీలక వాదనలు



**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణకు షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 29న (రేపు) ఉదయం 11 గంటలకు ఈ విచారణలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచారణ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విచారణ, మధ్యాహ్నం ఒంటి గంటకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విచారణ, మధ్యాహ్నం 3 గంటలకు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విచారణ ఉంటుంది. అయితే అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఈ సందర్భంగా క్రాస్ ఎగ్జామినేషన్ దశలో న్యాయవాదులు కీలక వాదనలు వినిపించనున్నారు. అక్టోబర్ 1న (బుధవారం) మరోసారి అదే కేసులపై విచారణలు కొనసాగనున్నాయి. పిటిషనర్‌లు, ప్రతివాదుల తరఫున న్యాయవాదులు ప్రత్యక్ష వాదనలు వినిపిస్తారు. స్పీకర్/చైర్మన్ ఆధ్వర్యంలో 10వ షెడ్యూల్ ప్రకారం విచారణ జరపనున్నారు.

**బీఆర్ఎస్ అడ్వకేట్స్ వర్సెస్ పార్టీ**

మారిన ఎమ్మెల్యేల తరపు అడ్వకేట్స్
కల్వకుంట్ల సంజయ్ వర్సెస్ టీ. ప్రకాశ్ గౌడ్
చింత ప్రభాకర్ వర్సెస్ కాలే యాదయ్య
చింత ప్రభాకర్ వర్సెస్ గుడెం మహిపాల్ రెడ్డి
పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్సెస్ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

# ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

- టూరిజంలో రేవంత్ సర్కార్ రూ.15 వేల కోట్ల స్కామ్
- దీనిపై త్వరలో పూర్తి వివరాలను ఆధారాలతో బయటపెడుతా
- మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని టూరిజం అభివృద్ధి పేరిట కమీషన్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. ఏకంగా 15వేల కోట్ల పనులు అప్పనంగా అప్పగిస్తూ మరో స్కాంకు రేవంత్ సర్కార్ తెరలేపిందని అన్నారు. లక్షల కోట్లు విలువ చేసే, వేలాది ఎకరాల భూములను తన అనుయాయులకు దారాదత్తం చేసేందుకు రేవంతు మార్కు భారీ స్కెచ్ వేశారని మండిపడ్డారు. ఓపెన్ బిడ్లు పిలవలేదు, అధికంగా బిడ్ దాఖలు చేసిన వారికి పనులు అప్పగించాల్సి ఉన్నా ఎక్కడా నిబంధనలు పాటించలేదని హరీశ్‌రావు అన్నారు. టెండర్లు పిలిచింది లేదు, నిబంధనలు పాటించింది లేదు.. కమీషన్లు దండుకునేందుకు వట్టి డంబాచారం, డబ్బా ప్రచారమని విమర్శించారు.

**ముమ్మాటికీ స్కామే.. కమీషన్ల దందానే..**

ఇద్దరు, ముగ్గురిని మాత్రమే కన్సల్టెంట్స్‌గా పెట్టుకొని పనులను సీక్రెట్‌గా ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చిందని హరీశ్ రావు ప్రశ్నించారు. ఇందులో ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? ప్రభుత్వ భూములను, ప్రజా ధనాన్ని ఎవరికి దోచి పెడుతున్నారని నిలదీశారు. లగ్జరీ వెల్ నెస్ రిసార్ట్స్, వైన్ యార్డు రిసార్ట్స్, లగ్జరీ హోటల్స్, వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, థీమ్ పార్కుల అభివృద్ధి పేరిట మీరు చేస్తున్నది ముమ్మాటికీ స్కామే.. కమీషన్ల దందానే అని అన్నారు. ఈ స్కాం సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో సహా త్వరలో బయటపెడుతామని తెలిపారు. అధికారం శాశ్వతం కాదు, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ దోపిడీలో భాగమైన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని అన్నారు. ఈ మొత్తం స్కాంపై విచారణ జరిపిస్తం, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. పబ్లిక్ మనీని రికవరీ పెడుతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ బాకీ కార్డ్ విడుదల

- ఏ వర్గానికి ప్రభుత్వం పడిన బాకీలన్నీ తెలుపుతాం
- 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. తులం బంగారం జాడనే లేదు
- చరిత్రలో తొలిసారిగా ఎంజీబీఎస్ బస్టాండ్‌కి వరద వచ్చింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, మహా:** ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. భూముల దందాలో రేవంత్ సోదరులంతా బిజీ.. రేవంత్ రెడ్డి సోదరులంతా భూముల దందాలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ ఐదేళ్లు దోచుకోవడమే లక్ష్యంగా పగలు రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. రూ. 1,50,000 కోట్లతో మూసీ సుందరీకరణ ప్రాజెక్టును మొదలుపెట్టిండని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 15 వేల కోట్లతో మూసి ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రణాళికలు చేశామని.. దాన్ని పది రెట్లకు రేవంత్ రెడ్డి పెంచాడని అన్నారు.. వందేళ్ల కింద మూసీకి వరదలు వస్తే అప్పటి నిజాం ప్రభువు ఉస్మాన్ సాగర్, నిజాం సాగర్ చెరువులను కట్టిండని తెలిపారు. చరిత్రలో తొలిసారిగా ఎంజీబీఎస్ బస్టాండ్ కి వరద వచ్చిందని అన్నారు. ఇలా ఇంతకుముందు ఎప్పుడు కాలేదని గుర్తుచేశారు. రూ. 1,50,000 కోట్ల రూపాయలను దోచుకోవడానికి హైదరాబాద్ ప్రజలను వరదలో రేవంత్ రెడ్డి ముంచిండని ఆరోపించారు. మూసీ వద్దంటున్నారు కదా, నేను ఎలాగైనా చేస్తాను, పేదవాళ్లను ముంచైనా దాన్ని పూర్తి చేస్తానని చెప్పడానికే రేవంత్ రెడ్డి కిరాతకంగా వ్యవహరించాడని ఆరోపించారు.

# ఏటీసీల్లో చదువుకునే విద్యార్థికి ప్రతి నెలా రూ. 2 వేల స్టయిఫండ్

- చేతుల్లో డిగ్రీలు ఉన్నా స్కిల్స్ లేకపోతే ప్రయోజనం లేదు
- స్కిల్స్ ఉంటే చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లుతాయి
- మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ఏటీసీ, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలు: రేవంత్
- రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను విర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మల్లేపల్లి, మహా:** తెలంగాణలోని యువతీ యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలు కల్పిస్తుందని, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నైపుణ్యత కలిగిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు విదేశాల్లో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవడానికి సహాయకారిగా ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చిన నేపథ్యంలో మల్లేపల్లి ఐటీఐ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం నుంచి ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను విర్చువల్‌గా ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం మల్లేపల్లి ఏటీసీని పరిశీలించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నైపుణ్యం పెంచుకోవడానికి ప్రభుత్వం అన్ని అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. “ఏటీసీల్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రతి నెలా 2000 రూపాయల స్టయిఫండ్ ఇస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ స్టయిఫండ్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఇది ఖర్చు కాదు. భవిష్యత్తుకు పెట్టుబడి.

**గత ప్రభుత్వాలు వీటిని పట్టించుకోలేదు..**

పని చేయాలన్న సంకల్పం కావాలి. కష్టపడి పనిచేయాలి. మీకు ఉద్యోగావకాశాలు, పాస్‌పోర్టు తదితర సర్వీసును అందించడానికి ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. మీ భవిష్యత్తుకు పునాదులు వేస్తాం. ఏటీసీల్లో శిక్షణ పొందిన తమ్ముళ్లు, చెల్లెళ్లు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడంలో మీ వంతు కృషి చేయాలి. అభివృద్ధిని సాధించాలన్న సంకల్పంతోనే యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాష్ట్రంలో 1956 లో ప్రారంభమైన ఐటీఐలు, క్రమేణా 65 ఐటీఐలకు పెరిగినప్పటికీ గత ప్రభుత్వాలు వీటిని పట్టించుకోలేదు. మారిన కాలానికి ఈ కేంద్రాలు ఏమాత్రం సంబంధం లేకుండా పాత కాలపు ఒరవడిలో నడిచాయి. వాటిని సమూలంగా మార్చి ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యం కలిగిన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో గత ఏడాది ఇదే ప్రాంగణంలో ఏటీసీలకు పునాదులు వేసుకున్నాం. టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలో 65 ఐటీఐలను ఏటీసీలుగా మార్చడానికి ప్రభుత్వం కేవలం 300 కోట్లు ఖర్చు చేస్తే టాటా సంస్థ 2100 కోట్లు ఖర్చు చేసి ఆధునిక ఏటీసీలను తీర్చిదిద్దారు. మన వద్ద డబ్బుకన్నా ఆలోచన, చిత్తశుద్ధి ఉండాలి. చిత్తశుద్ధి, సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.

**ఉద్యోగాలొస్తాయన్న అపోహల్లో బతుకుతున్నాం..**

ప్రస్తుతం 65 ఏటీసీలకు అదనంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో మరో 51 ఏటీసీలను ప్రారంభిస్తాం. ఈ 116 ఏటీసీలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాయి. ఒకప్పుడు ఐటీఐల్లో చదువుకున్న వారికి ఆర్టీసీలో అప్రెంటిస్ చేయడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రెంటిషిప్ ఇప్పించే ఏర్పాట్లు చేయాలి. రాష్ట్రంలో ప్రతి ఏటా 1 లక్షా 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పట్టా పొందుతున్నప్పటికీ నైపుణ్యం లేని కారణంగా చాలా మందికి ఉద్యోగావకాశాలు రావడం లేదు. నైపుణ్యం లేనిదే ప్రైవేటు కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే స్కిల్స్ పెంచాలన్న అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లాంటివి ప్రారంభించామంటే మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలన్నదే మా సంకల్పం. చేతుల్లో డిగ్రీలు ఉన్నా స్కిల్స్ లేకపోతే ప్రయోజనం లేదు. నైపుణ్యత కలిగిన వారికి దక్షిణ కొరియా, జర్మనీ, జపాన్, రష్యా లాంటి దేశాల్లో అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయి. కేవలం ఐటీ చదివితేనే ఉద్యోగాలొస్తాయన్న అపోహల్లో బతుకుతున్నాం. అది తప్పు. ఏటీసీల్లో చదువుతున్న యువత నైపుణ్యత సాధించడంపై ఫోకస్ పెట్టాలి. చదువు ఒక్కటే సమాజంలో అసమానతలు రూపుమాపుతుంది. మీకు గౌరవం దక్కుతుంది. చదువు, సాంకేతిక నైపుణ్యం ఒక్కటే మీ తలరాతను మార్చుతుంది. ఈ ప్రభుత్వం మీకు అవకాశాలు, వసతులను ఏర్పాటు చేస్తుంది. చదువుకుని రాణించండి. చదువు లేకపోతే, నైపుణ్యం లేకపోతే ఎందుకూ కొరకాకుండా పోతారు.. అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ మల్లు రవి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, నగర మేయర్, ప్రతినిధులు, ఏటీసీ విద్యార్థులు హాజరయ్యారు.

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO : APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919

# మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?

ANN SCHOOL OF JOURNALISM
ANN TELUGU
ESTD.2025

జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను
అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం

## ANN SCHOOL OF JOURNALISMలో

**జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.**

## గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
## ఇదే మా ఆహ్వానం



# ఈరోజు నుండి
## తరగతులు ప్రారంభం

LIMITED TIME
HURRY UP!
LIMITED TIME

## త్వరపడండి...

**పరిమితమైన సీట్లు,**
సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన

**మీరున్న చోటు నుండే**
ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు

**8 వారాలు,**
**16 ఆన్‌లైన్ క్లాసులు**

కోర్సు పూర్తైన విద్యార్థులకు
**జర్నలిజం సర్టిఫికెట్**
ఇవ్వబడును

మెరిట్ స్టూడెంట్స్ కు
ఇంటర్న్ షిప్ అవకాశం..
రికమండేషన్ లెటర్

**FOR ADMISSIONS CONTACT: +91 7436939999**

SCAN ME

**APPLY ON OUR OFFICIAL WEBSITE:**

**WWW.ANNSCHOOLOFJOURNALISM.COM**

## విద్యార్థి భవిష్యత్తుకు సాంకేతిక కేంద్రాలు అవసరం

**అధునాతన సాంకేతిక కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లా, ములుగురోడ్ లోని ప్రభుత్వ ఐటీఐ లో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ఉపాధి, శిక్షణ విభాగంలో భాగంగా కాజీపేట, హన్మకొండ, వరంగల్ లలో నిర్మించిన అధునాతన సాంకేతికకేంద్రాన్నిస్థానికఎమ్మెల్యేనాయినిరాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐ లను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించి, విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను అందించేందుకు ఆధునిక టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. దేశంలో మ్యాన్ పవర్ అధికంగా ఉండగా ఇతర దేశాల్లో కొరత ఉందని, నైపుణ్యాలు సాధించిన వారికి విదేశాల్లో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని ఎంపీ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యం తో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ సెంటర్లను ప్రారంభించామని ఎంపీ వివరించారు. 1959లో నిర్మితమైన ఐటీఐ భవనం శిథిలావస్థకు చేరుకుందని, త్వరలోనే కొత్త ఐటీఐ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాశాల అవసరాలు, సౌకర్యాల కోసం ప్రతిపాదనలు ఇస్తే వాటి అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి కంది శ్రీనివాస రెడ్డి ఘన నివాళ్లు



**ఆదిలాబాద్ మహా:** సామాజిక తెలంగాణ స్వాప్నికుడు మూడు తరాల తెలంగాణ సమరయోధుడు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ శ్రేణులు, పద్మశాలి సంఘం నాయకులతో కలిసి ఆదిలాబాద్ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యజించిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికే వన్నెతెచ్చిన మహా నాయకుడని అంత గొప్ప మహానేత మన జిల్లాలో జన్మించడం మన అదృష్టం అన్నారు. ఆయన ఆశయాలు ఆకాంక్షల్ని సాధించేవరకు అంతా కలిసి అలుపెరగకుండా శ్రమించాలన్నారు. పద్మశాలి కులస్తులు అన్ని రంగాలలో రాణించాలని కంది శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత రాష్ట్ర ఉపాధ్యక్షుడుబేత రమేష్, టౌన్ మహిళా అధ్యక్షురాలుతన్నీరునవత, తాలూకా మాజీ అధ్యక్షుడు బొమ్మ కంటి రమేష్. మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బూర్ల శంకరయ్య, కామన్ విట్టల్. చిలుక విలాస్. సి హెచ్ గంగన్న, కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, లోక ప్రవీణ్ రెడ్డి, ఆనంద్ రావు, పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

**వరంగల్ మహా;** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు వర్గాల స్పూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వరంగల్ నగరం 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ ఆశయాలను మనందరం ముందుకు తీసుకు వెళ్లాలని వెనుకబడిన వర్గాల కోసం వారు పడిన శ్రమ చేసిన కృషి మరువ లేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ బహుజన సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులుభాషకర్ల హరిక్రిష్ణ పటేల్, లక్కర్స్ మొగిలి, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పటాన్చెరు డివిజన్ అభివృద్ధి

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రెండు కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**పటాన్ చేరు మహా :** ప్రభుత్వ సహకారం ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చేరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దీ చోడ్**

## సంతకాల ప్రచారం

**ఆదిలాబాద్ మహా:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓట్ చోర్ గద్దీ చోడ్ ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్న ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలతో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో క్యాంపెయిన్ నిర్వహించారు. శనివారం జైనథ్ మండలం బెల్గాం గ్రామంలో బీజేపీ ఓట్ల చోరీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు పత్రాలు పంచుతూ సంతకాలు తీసుకొని ఓట్ల చోరీ పై సిగ్నేచర్ క్యాంపెయిన్ చేపట్టారు. నియోజకవర్గంలో ప్రస్తుత నూతన ఓటర్ లిస్ట్ లో ఏవైనా దొంగ ఓట్లు నమోదైతే పార్టీ పెద్దల దృష్టికి తీసుకురావాలని శ్రేణులకు సూచించారు.

## జైనథ్ మండలంలో బీఆర్ఎస్ బీజేపీలకు షాక్

**కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి**



**ఆదిలాబాద్ మహా:** రోజురోజుకి నియోజక వర్గంలో పార్టీ బలోపేతమవుతుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం జైనథ్ మండలం బెల్గాం లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి కి డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఆలయాల లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు బద్దం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో... మాజీ ఉప సర్పంచ్ బీఆర్ఎస్ నాయకులు బద్దం రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ బీజేపీ కి చెందిన మేస్త్రం పొచ్చిరాం తో పాటు రెండు పార్టీ ల నుండి దాదాపు డెబ్బది మంది గ్రామస్తులు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీ లో చేరడం శుభ పరిణామమని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. అందరం కలిసికట్టుగా శ్రమించి పార్టీ విజయం కోసం కృషి చేద్దామన్నారు. పార్టీ లో చేరిన వారందరిని తాను కంటికి రెప్పలా కాపాడుకుంటాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంటే ఎమ్మెల్యే పాయల శంకర్ అవి బీజేపీ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. సన్న బియ్యం, మహిళల కు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు కొత్త రేషన్ కార్డు లు ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. వచ్చే ఎన్ని కలలో మీ అందరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, జైనథ్ ఆలయకమిటి ఛైర్మెన్ అడ్డి రుకేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోషం రావు, సింగిరెడ్డి రాంరెడ్డి, బద్దం సంతోష్ రెడ్డి, కుంట కిష్ట రెడ్డి, రతన్ రెడ్డి, ఎల్మ రాంరెడ్డి, బస సంతోష్, మహమూద్, గ్రామస్తులు రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, తిరుపతి, సామి రెడ్డి, రవి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు గడువు

- అక్టోబర్ 10 వరకు పెంపు
- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యయన కేంద్రం
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు, మరియు సెకండియర్, ఫైనలియర్ అడ్మిషన్ ఫీజు కట్టుటకు గడువును అక్టోబర్ 10వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం తెలిపారు. ఈ మేరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు ప్రకటన విడుదల చేశారని తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా రెండేళ్ల ఐటిఐ లేదా పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆన్లైన్లో అప్లై చేసుకుని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జత చేసి కళాశాలలో అందజేయాలని వెల్లడించారు. ఇప్పటికే మూడు విడతలుగా గడువు పెంచారని, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి త్వరపడి డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఐటీఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభం

**ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**ఆలేరు, మహా :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టంలోని ITI వద్ద అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నేడు ప్రారంభించారు. ముందుగా సెంటర్ ను ప్రారంభించి, సమావేశలో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు, ఆ తర్వాత పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలతో ప్రతి ITI ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చి విద్యార్థులు మంచి శిక్షణ ఇచ్చి నైపుణ్యంబివృద్ధి చేసి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ఇందుకు సహకరిస్తున్న టాటా టెక్నాలజీ వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్ ఆలేరు నియోజకవర్గ యువత, నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మహిళ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ్రు శోభారాణి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి, నీలం పద్మ, మార్కెట్ చైర్మన్ చైతన్య రెడ్డి, ఐటిఐ ప్రిన్సిపాల్ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ MPTC ఆరె ప్రశాంత్, నాయకులు MA ఏజాజ్, కాంట్రాక్టర్ వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

**ప్రశాంత వాతావరణంలో పంచాయతీ**

## ఎన్నికలు నిర్వహించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం త్వరలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వెల్లడించారు. స్టేజ్ 1 స్థాయిలో ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా అంశాలు ఉంటాయని, స్టేజ్ 2 స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు అంశాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు దగ్గర ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## కాంగ్రెస్ ప్రముఖుల చిత్రపటాలకు కంది శ్రీనివాస రెడ్డి పాలాభిషేకం



**ఆదిలాబాద్ మహా:** పేద బడుగు బలహీనవర్గాల, వెనుకబడిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం జైనథ్ మండలం బెల్గాం గ్రామంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. బీసీలకు ప్రభుత్వం ఈ ఎన్నికలలో పెద్ద పీట వేసిందన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, జైనథ్ ఆలయకమిటి ఛైర్మెన్ అడ్డి రుకేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోషం రావు, సింగిరెడ్డి రాంరెడ్డి, బద్దం సంతోష్ రెడ్డి, కుంట కిష్ట రెడ్డి, రతన్ రెడ్డి, ఎల్మ రాంరెడ్డి, బస సంతోష్, మహమూద్, గ్రామస్తులు రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, తిరుపతి, సామి రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి



**యాదాద్రి భువనగిరి, మహా:** శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన సేవలు మరువలేనివని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా కలెక్టర్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బిసిల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. అందరు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.. మహాత్మగాంధీ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ముందుకు నడిచిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం జరిగిందన్నారు. 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారని అన్నారు సామాజిక న్యాయం, క్రమశిక్షణ, దీక్ష, దృఢసంకల్పం కలిగిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అందరికి ఆదర్శనీయులన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమాధికారి సాహితీ, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లె పహాడ్ గ్రామంలో నేడు ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఘనంగా, డప్పు చప్పుళ్ల, కోలాటాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశం చేసి, ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి, పాలు పొంగించారు. ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలతో పాటు యటాను కూడా బీర్ల అయిలయ్య ఆ కుటుంబానికి బహుకరించారు.

## పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**




**బెల్లంపల్లి, మహా:** పేదింటి ఆడపడుచుల వివాలకు అండగా కళ్యాణ్ లక్ష్మి షాదీ మురా ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. శనివారం రోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బెల్లంపల్లి పట్టణ, బెల్లంపల్లి మండలానికి సంబంధించిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ,77 మంది లబ్ధిదారులకు 77,08,932 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో పాటు సంబంధిత అధికారు లు, స్థానిక నాయకులసమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. పేదింటి ఆడపడుచుల వివాహాలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తాయన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి, మహా:** అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే ప్రభుత్వ ధ్యేయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం మీద పేర్కొన్నారు శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. పట్టణంలోని 24, 25 వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లమంజూరు పత్రాలను స్వయంగా అందజేసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కచ్చితంగా అందజేస్తామని, బడుగు బలహీన వర్గాల కలల ఇంటిని నిజం చేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నార .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్త న్నీరు రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మత్తమారి సూరిబాబు, మాజీ కౌన్సిలర్లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, మహా :** వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు అని భువనగిరి MLA కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2400 కోట్ల రూపాయల వ్యయంతో 65 ఏటిసి కేంద్రాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన అనంతరం భువనగిరి లో ఏ టి సి ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో MLA మాట్లాడుతూ టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందని, భువనగిరి ఏ టి సి ని సుమారు 42.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పడుతుందని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేశారని, యువతకు టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తునే ఒక వైపు ప్రైవేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. యువత కష్టపడి చదవాలని, తద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ." మీ భవిష్యత్తు మీ కష్టం పైన ఆధారపడి ఉంది. అందువల్ల రెండు సంవత్సరాలు బాగా కష్టపడి చదువుకుంటే 40 సంవత్సరాలు సుఖపడతారు" అని ఈ సందర్భంగా MLA యువతకు తెలిపారు. భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, ప్రైవేటు ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏ టి సి ప్రిన్సిపల్ జయరాజ్ జిల్లా లైబ్రరీ చైర్మన్ శస్త్రి ,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ భావని , ఐటిఐ స్టాఫ్, విద్యార్థులుకార్యక్రమంలో పాల్గొన్నారు .



## రాచకొండ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సిపి

**రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**పాల్గొన్న మహిళా పోలీస్ సిబ్బంది**



ఎల్బీనగర్, మహా: రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి.ఎస్.ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్ఓటి. డిసిపి రమణారెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిటిసి, ఎంపిపి స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్పిటిసి, ఎంపిపి స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్సి, ఎస్టి., బి సి, జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి., ఎస్టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్పిటిసి కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి, 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి, 5 బి. సి, 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగింది. వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గెజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు విశ్వసించి గెలిపించిన రోజు నుంచే ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలను వింటూ, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి రాజీ పడటం లేదని, పేదలు, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు 33 మందికి రూ. 33,03,828 విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే సీఎంఆర్ఎఫ్ 5 చెక్కులు 1.75 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల ఎమ్మార్వో శ్రీకాంత్, ఆర్ఐ దినాకర్, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణకర్, సుధాకర్ తో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....




## తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగింత

**హన్మకొండ మహా;** 26/09/2025 అర్ధ రాత్రి ఎండి. షబానా అనే మహిళా 100 కు డయల్ చేసి తన ఇద్దరు కుమారులు అబ్దుల్ రహీమ్ 8 సంవత్సరాలు, అబ్దుల్ మక్సూద్ 10 సంవత్సరాలు కన్పించడం లేదని చెప్పడంతో వెంటనే కానిస్టేబుల్ మోహన్ స్థానిక మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ కు సమాచారం అందిచడంతో వెంటనే ఎస్సై లు రాజ్ కుమార్, రామ్ మోహన్ ఆధ్వర్యంలో రెండు టీం లను ఏర్పాటుచేసి పిల్లల కోసం వెతికించగా ఆ పిల్లలు ఇద్దరు కడిపికొండ లోని పాఠశాల వద్ద నిద్రిస్తూ ఉండగా శనివారం ఉదయం తెల్లవారుజామున వారిని గుర్తించి వారి తల్లి దండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన తమ పిల్లలను గుర్తించి అప్పగించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ మహా;** హన్మకొండ నగరం లోని వడ్డేపల్లి బండ్ పై వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్మార్ట్ సిటీ పనుల పరిశీలనలో భాగంగా వడ్డేపల్లి భద్రకాళి బండ్ లపై కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులతో పాటు వరంగల్ పరిధి పోతన నగర్ స్మశాన వాటికలో క్షేత్ర స్థాయిలో సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి చేసిన స్మార్ట్ సిటీ పనుల పరిశీలన తో పాటు మరికొన్ని మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని వడ్డేపల్లి బండ్ పైన పార్కింగ్ టైల్స్ ఏర్పాటు తో పాటు గ్రావెల్ ఫిల్లింగ్ ను చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు.పోతన నగర్ శ్మశాన వాటికలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఈ ఈ రవికుమార్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవి త్యాగం

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** స్వరాష్ట్రం కోసం తన పదవులను సైతం త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయంలో, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సహకార చట్టంలో అనేక మార్పులను తీసుకువచ్చి సహకార సంఘాల ద్వారా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని, స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చేవరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయసులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 110 వ జయంతి లో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. నివాళులర్పిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి యువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు. నేటి యువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు. త్యాగాలకు మరో పేరైన కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అందరికీ తెలియజేయడంతోపాటు ఆనాడు పోరాటాలు చేసిన ఉద్యమకారుల గురించి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డి.కేషురాం, బిసి ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**రాజేంద్రనగర్ మహా ;** మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శనివారం దివ్యాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలలోభాగంగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపిన భారత ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. వారు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ఉండే విధంగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వికలాంగులకు గుండె ధైర్యం నింపుతూ మేమున్నామంటూ ప్రోత్సహిస్తూ వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమాన్ని వికలాంగుల కోసం తీసుకొచ్చిన నరేంద్ర మోడీకి మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అడికే జనార్ధన్, రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, మన్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, జగన్, రామారావు, శేఖర్ ,సంతోష్ గౌడ్, తలారి చిన్నా, పృథ్వీ ముదిరాజ్ ,బాల్రెడ్డి , జనార్దన్ రెడ్డి , శశిధర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు ఉడుత లక్ష్మి, సచిన్, అడికే శివ,మజర్, ప్రభుదాస్, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్నంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న, పేద ప్రజల సొంత ఇంటి కల, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిందని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇందిరమ్మ నమూనా ఇంటిని, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. యాచారం మండలం పరిధిలోని, నంది వనపర్తి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో సిసి రోడ్లు ప్రారంభించుకోవడం జరిగింది. కుర్మ సంఘం భవనానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.

**ప్రజలకు అండగా కాంగ్రెస్...**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల సొంతింటి కల నేటితో నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని పరిస్థితిలో అప్పటి ప్రభుత్వంలో ఉండేదని, నాడు ప్రజలు కొట్లాడి సాధించిన తెలంగాణలో, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో ప్రజా పాలనలో నెరవేర్చడం జరిగిందని ఆయన అన్నారు. ఇల్లు లేని పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని, గ్రామాలలో వందల కోట్ల నిధులు వెచ్చించి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నేడు ప్రజా పాలనలో గ్రామాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తుందని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, ఉప్పరిగూడ పిఏసిఎస్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి, మంగళపల్లి పటేల్ గూడ పిఏసిఎస్ చైర్మన్ జమ్మ శ్రీశైలం, ఆదిభట్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు ఈసీ శేఖర్ మామ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి, డిసిసి వైస్ చైర్మన్ ముత్యాల రాజశేఖర్ రావు, సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాసు, మాజీ జెడ్పిటిసి భూపతిగళ్ల మహిపాల్, మాజీ కౌన్సిలర్ నీళ్ల భాను గౌడ్, నల్లవోలు పాండురంగారెడ్డి, పార్టీ నాయకులు పైల శ్రీనివాస్ రెడ్డి, దారు రాఘవేందర్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులలో నాణ్యతను పాటించాలి

### అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు. ఎమ్మెల్యే శంకుస్థాపన

**రాజేంద్రనగర్, మహా ;** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ముందుంటానని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ లో 54 లక్షల రూపాయలతో నూతనంగా అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణంతో బద్వేల్ రైల్వే స్టేషన్ తో పాటు పలు కాలనీలకు సంబంధించిన ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలిగిపోతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ అండతో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

- 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల కేటాయింపు
- జడ్పిటిసి ఎంపీపీ స్థానాలలో మహిళలకు ప్రాధాన్యత
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి. స్థానాల కొరకు ఎస్.టి,ఎస్.సి బి.సి., జనరల్ రిజర్వేషన్లకు సంబంధించి మహిళా రిజర్వేషన్ కొరకు లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లు, బిసి డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బిసి రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్పిటిసి స్థానాల కొరకు ఎస్టికి మూడు, ఎస్సీకి నాలుగు, బీసీకి 9, జనరల్ 5 స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎంపీపీ స్థానాల కొరకు ఎస్టి మూడు, ఎస్సీ నాలుగు, బీసీ తొమ్మిది, ఐదు జనరల్ స్థానాలుగా కేటాయించడం జరిగిందని, వీటిలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ 9 స్థానాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షానికి గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం

**రాజేంద్రనగర్ మహా ;** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామాలో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామ పరిధిలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ఈసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వరద నీరు సుల్తాన్ పల్లి, కెబి దొడ్డి, మల్కారం గ్రామాల రాకపోకలకు మూడు రోజులుగా తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. అధికారులు స్పందించి రాకపోకలను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వైన్స్‌లకు నోటిఫికేషన్ విడుదల

### ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 17 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 17 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు శనివారం ఆమనగల్లు ఎక్సైజ్ సిఐ బద్యనాథ్ చౌహాన్ తెలిపారు.ఆమనగల్లు,కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల నాలుగు మండలాలకు సంభందించిన 17 మద్యం దుకాణాలకు ఈ నెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 23న మద్యం దుకాణాలకు దరఖాస్తులను లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తారని వివరించారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున చెల్లించి ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా ఇచ్చే అవకాశం ఉందన్నారు. రిజర్వేషన్ దుకాణాల్లో దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం, తదితర పత్రాలతో పాటు రూ.3 లక్షల డీడీ చలాన్ జత చేయాలని ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

## భూపాలపల్లి,కాటారంలలో ఏటీసీ కేంద్రాల ప్రారంభం



**భూపాలపల్లి, మహా :** యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో 43 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటీసీ కేంద్రాన్ని హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కాటారంలో హంగు ఆర్భాటం లేకుండా ఎవరికి సమాచారం ఇవ్వకుండానే ప్రిన్సిపల్, ఇంచార్జి ప్రిన్సిపల్ తిరుపతి ప్రారంభించారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత మండలం కాటారంలో ఏటీసీ కేంద్రం ప్రారంభం గురించి మీడియాకు సమాచారం ఇవ్వలేదని పలువురు తీవ్రంగా ఆరోపించారు. భూపాలపల్లి లో జిల్లా కేంద్రం లో కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇన్నోవేషన్ పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఏటీసీ కేంద్రంలో ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి, కాటారంలో ఐటిసి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎటిసి కేంద్రాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ జాప్లునాయక్, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ రాజేంద్రప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఉపాధి కల్పన అధికారి శ్యామల, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి బహిరంగ క్షమాపణ చెప్పాలి



**వరంగల్ మహా;** అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించిన సందర్భాన్ని తను మాట్లాడే విధానాన్ని తన అహంకారాన్ని ప్రదర్శిస్తూ అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడి అసెంబ్లీలో మాట్లాడే విధానమేరాని బాలక్రిష్ణ ఈ విధంగా మాట్లాడటం విడ్డూరమని ఓ ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న మండిపడ్డారు. మెగాస్టార్ చిరంజీవి అంటేనే ఒక క్రమశిక్షణ తన అడుగుజాడల్లో ఎందరో అభిమానులు ముందుకు వెళ్తారని మెగా అభిమానులు గతంలో ఎన్నోసార్లు తను మాట్లాడిన విధానాన్ని బరిస్తూ వస్తున్నారని ఒక మహోన్నతమైన వ్యక్తి చిరంజీవి ఎవరు తన గురించి మాట్లాడిన తాను సహనంతో ఓపికతో ఉండే చిరంజీవిని విమర్శించిన బాలకృష్ణ ఇప్పుడు మీరు ఉన్న ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ పెట్టిన బిక్ష కాదా..? నీవు ఎన్నో సంవత్సరాలు సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఉంటే చిరంజీవి కుటుంబం నీకు అండగా ఉన్న సందర్భాలను మరిచి విచక్షణ రహితంగా నువ్వు మాట్లాడిన విధానాన్ని యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలు, మెగా అభిమానులు చూస్తున్నారని మెగా అభిమానుల సహనాన్ని చేతకానితనంగా భావిస్తే చాలా ఇబ్బందికర పరిస్థితులను ఎదురుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇకనైనా మీ ప్రవర్తనను మార్చుకొని ఎదుటివారిని గౌరవించడం మాట్లాడే విధానం నేర్చుకోవాలని లేని పక్షంలో మెగా అభిమానుల చేతిలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కొండా బాపూజీ స్ఫూర్తి దాయకమైన పాత్ర పోషించారని సీపీ తెలిపారు. కొండా బాపూజీ నివాళులు అర్పించిన వారిలో క్రైమ్స్ డీసీపీ గుణశేఖర్, అడిషనల్ డీసీపీ లు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ మహా;** దివంగత మాజీ మంత్రి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతిని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ,సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ అకౌంట్స్ అధికారి శివ లింగం డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ సమ్మయ్య హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ వడ్డేపల్లి బండ్ భద్రకాళి బండ్ లపై కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఈ ఈ రవికుమార్ స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి, మహా :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలతో, కలెక్టరేట్లో వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ..., ప్రపంచ సంస్కృతిని సాంప్రదాయాలు తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్న ఒక ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎంగిలి పూల నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులలో ఆడబిడ్డలు అందరూ కలిసి బతుకమ్మ పాటలతో పండుగ జరుపుకుంటారని, ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

## కాటారంలో ఏటీసీ కేంద్రం ప్రారంభం




**కాటారం, మహా :** గ్రామీణ యువతకు నైపుణ్యంలో శిక్షణ ఇచ్చేందుకు ఐటిఐ ఏటిసి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాటారంలో రూ 43 కోట్లతో నిర్మించిన ఏటీసీ శిక్షణ కేంద్రాన్ని శనివారం అధికారికంగా ప్రారంభించారు. హంగు ఆర్భాటం లేకుండా కేంద్రం ప్రారంభించడం తప్ప పలువురు విమర్శిస్తున్నారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ మండలంలో ప్రారంభోత్సవానికి కనీసం జిల్లా స్థాయి అధికారులు ఎవరూ పాల్గొనకపోవడం గమనార్హం. కనీసం మీడియాకు సమాచారం ఇవ్వలేదు.

ANN తెలుగు
మహా పత్రిక 07
ఆదివారం, హైదరాబాద్ | 28-09-2025
వ్యాపార వార్తలు | BUSINESS NEWS
WWW.MAHAADAILY.COM

# గూగుల్‌కి అసలు అర్థమేంటో తెలుసా?



ఇవాళ గూగుల్ ఓపెన్ చేశారా?.. దాని ఫాంట్ వేరే రకంగా కనిస్తోందా?.. అదేదో అప్‌డేట్ అనుకుని కంగారుపడేరు. ఇవాళ గూగుల్ 27వ పుట్టినరోజు. అందుకే డూడుల్ అలా దానికి విషెష్ తెలిపిందంతే. అయితే గూగుల్ ప్రారంభమైంది సెప్టెంబర్ 4వ తేదీన. అలాంటప్పుడు ఇవాళ బర్త్‌డే జరుపడానికి ఓ ప్రత్యేక కారణం ఉందని మీకు తెలుసా?.. అసలు గూగుల్ అంటే మీనింగ్ ఏంటో తెలుసా??.. గూగుల్‌ను లారీ పేజ్(Larry Page), సెర్గీ బ్రిన్(Sergey Brin) ప్రారంభించారు. 1998లో సెప్టెంబర్ 4న అధికారిక కంపెనీ గుర్తింపు దక్కించుకుంది. అయితే.. 2003 నుంచి గూగుల్ బర్త్‌డే మారిపోయింది. 2003లో సెప్టెంబర్ 8న, 2004లో సెప్టెంబర్ 7న, 2005లో సెప్టెంబర్ 26 నిర్వహించుకుంది. అయితే 2006 నుంచి సెప్టెంబర్ 27ను క్రమం తప్పకుండా తన పుట్టినరోజుగా మార్చేసుకుంది. ఇందుకు కారణం లేకపోలేదు!. సెప్టెంబర్ 27, 2006లో గూగుల్ అరుదైన మైలురాయి దాటింది. అత్యధిక వెబ్‌పేజీలను ఇండెక్స్ చేసిన ఘనత గూగుల్ సొంతం చేసుకుంది. అంటే.. ఒక నిర్దిష్ట సమయంలో తన సెర్చ్ ఇంజిన్ ద్వారా అప్పటిదాకా ఎవరూ సాధించని ఫీట్ సాధించింది. అలా.. ఆ అరుదైన ఘనత సాధించిన సందర్భాన్ని బర్త్‌డేగా మార్చుకుంది. అప్పటి నుంచి మార్కెటింగ్ స్ట్రాటజీలో భాగంగానే తన పుట్టినరోజున డూడుల్స్, ప్రమోషన్స్, తన ఉత్పత్తులపై డిస్కౌంట్‌లను ప్రకటిస్తుంటుంది.

**ఇంతకీ గూగుల్ అర్థమేంటంటే..**


Google అనే పదానికి అర్థం ఏ డిక్షనరీలోనూ కనిపించదు. అసలు ఆ పదానికి ఓ అర్థమంటూ లేదు కూడా. వాస్తవానికి.. గూగుల్ వ్యవస్థాపకులు లారీ పేజ్ మరియు సెర్గీ బ్రిన్ 1997లో తాము రూపొందించిన ఇంటర్నెట్ సెర్చ్ ఇంజిన్‌కు గూగోల్(Googol) అనే పేరు పెట్టాలనుకున్నారు. గూగోల్ అంటే.. 1 పక్కన 100 సున్నాలు ఉండే సంఖ్య. అపారమైన సమాచారాన్ని అందిస్తుంది అనే అర్థం వచ్చేలా ఆ పదం అనుకున్నారు. అయితే.. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో వీళ్లద్దరి సహచరి విద్యార్థి సీన్ అండర్సన్.. Googol.com అనే డొమెయిన్‌కు బదులు Google.com అని టైప్ చేశాడు. అయితే లారీ పేజ్ ఆ పేరు నచ్చి.. అప్పటికప్పుడు ఆ డొమెయిన్‌ను ఫిక్స్ చేశారు. అలా ఆ తప్పిదమే చివరికి ఇప్పుడు ప్రపంచమంతా వెతుక్కునే ప్రముఖ బ్రాండ్‌గా మారింది.

**ఇది తెలుసా?..**

గూగుల్ ప్రధాన కార్యాలయం గూగుల్‌ఫ్లెక్స్ అమెరికా కాలిఫోర్నియా స్టేట్ మౌంటెన్ వ్యూలో ఉంది. ఈ హెడ్ ఆఫీస్‌లో స్టాన్‌అనే డైనోసార్ బొమ్మ ఉంటుంది. గూగుల్ అనేది ఎంత పెద్ద సెర్చ్ ఇంజిన్ అయినా సరే.. డైనోసార్‌లా అంతం అయిపోకుండా, కొత్త ఆలోచనలో ముందుకు పోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశారట. అంతేకాదు.. 2010లో తమ ఆవరణలో ఉన్న గడ్డిని కత్తిరించేందుకు మెషీన్లు, పరికరాల సాయంతో కాకుండా అద్దెకు గొర్రెలను తెచ్చి ఇకోఫ్రెండ్లీ ఐడియాతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది కూడా. ఇంకో ఆసక్తికరమైన ముచ్చట ఏంటంటే.. గూగుల్‌కు నెట్ ఆగిపోతే వచ్చే డైనోసార్ గేమ్ తెలుసు కదా. 2014లో ఈ ఆఫ్‌లైన్ గేమ్ ముఖ్య ఉద్దేశం ఏంటంటే.. ఇంటర్నెట్ లేకపోతే మనం డైనోసార్ యుగంలో ఉన్నాం అనే ఫన్‌తో యూజర్ల దృష్టి మరలకుండా ఉండేందుకే ఈ గేమ్‌ను క్రియేట్ చేశారట!.





## లగ్జరీ సౌకర్యాలతో హైదరాబాద్‌లో కొత్త ప్రాజెక్ట్



హైదరబాద్‌లో లగ్జరీ ప్రాపర్టీల మార్కెట్‌లో కొత్త ప్రమాణాలను సృష్టించడమే లక్ష్యంగా కొన్ని ప్రాజెక్ట్‌లు వెలుస్తున్నట్లు మకుటా డెవలపర్స్ ఛైర్మన్ జనార్ధన్ కొంపల్లి అన్నారు. 'మకుటా తరంగ' పేరుతో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో విలాసవంతమైన రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఇలాంటి ప్రాజెక్ట్‌లు ప్రత్యేకంగా నిలుస్తున్నట్లు చెప్పారు. మెట్రో కనెక్టివిటీ, రిటైల్ అవుట్లెట్లు, విద్యా సంస్థలు, ఆధునిక వైద్య సదుపాయాలు ఉన్నందుకు ఇలాంటి ప్రాజెక్ట్‌లకు ఆదరణ పెరుగుతున్నట్లు తెలిపారు. ఇదే అదనుగా ప్రీమియం రెసిడెన్షియల్ మార్కెట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రంగులు వేయకున్నా ఇల్లు మెరవాలంటే..

దసరా, దీపావళి వరుస పండుగలతో సందడి మొదలైంది. షాపింగ్, వాహనాల కొనుగోళ్లతో ఇల్లంతా హడావుడిగా తయారవుతోంది. పండగ సీజన్ ప్రారంభం కావడంతో ఇంటికి రంగుల్ని వేయించడం అందరికీ కుదరకపోవచ్చు. రంగులు వేయకున్నా ఇల్లు మెరవాలంటే శుభ్రం చేయడం కోసం కొంత సమయాన్ని వెచ్చించాలి. ఇందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. హడావుడి లేకుండానే ఓ పద్ధతి ప్రకారం ఇంటిని అలంకరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



**ఫ్లోరింగ్:** మార్బుల్ ఫ్లోరింగ్ ఇంటికి అందనపు అందం, ఆకర్షణే. అయితే ఇదంతా తరచూ నిర్వహణ ఉన్నప్పుడే.. ఇంట్లోకి దుమ్ము, ధూళి రాకుండా నివారించాలి. దీని కోసం డోర్ మ్యాట్లు వాడకంతో సరిపెట్టకుండా ఇంటికి వచ్చే అతిథులు షూలను బయటేవిప్పి ఇంట్లోకి వచ్చేలా చూసుకోవాలి. ఫ్లోరింగ్ శుభ్రత కోసం రసాయనాల జోలికి వెళ్లకుండా నీటిలో కొంచెం అమ్మోనియా కలిపితే శుభ్రం చేశాక మీ ఫ్లోరింగ్ మెరిసిపోతుంది.

**కార్పెట్లు:** ఇవి దుమ్మును ఎక్కువగా ఆకర్షిస్తాయి. తరచూ వ్యాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయాల్సిందే.. దుమ్ముతో కార్పెట్ కళావిహీనంగా కనిపించవచ్చు. కాబట్టి నాలుగున్నర లీటర్ల నీటిలో ఓ కప్పు తెల్ల వెనిగర్‌ను కలిపి బ్రష్‌తో రుద్దితే కార్పెట్‌లోని వర్ణాలు మెరుస్తాయి. కార్పెట్‌పై కొన్నిసార్లు టీ, సిరా వంటి మరకలు పడితే వాటిని పోగొట్టడానికి పావు కప్పు తేనె, సోడా, రెండు చెంచాల తెల్ల వెనిగర్‌తో చేసిన పేస్టు రుద్దాలి. ఫలితంగా ఆ మరకలు తొలిగిపోతాయి. పేస్టును ఆరనిచ్చి వ్యాక్యూమ్ క్లీనర్‌తో మరక ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయండి.

**గోడలు:** గోడలను తరచూ స్టాటిక్ డస్టర్‌తో తుడవాలి. బూజు, సాలెగూడు లాంటివి ఉంటే తొలగిపోతాయి. అనుకోకుండా గోడలపై పానీయాలు, టీ వంటివి పడితే వెంటనే నీళ్లు, గాఢత తక్కువగా ఉండే డిటర్జెంట్లతో శుభ్రం చేయాలి. గోడల్ని గట్టిగా రుద్దవద్దు.

**వంటింట్లో:** బాత్ ఫిట్టింగ్‌ల దగ్గర నుంచి ఫర్నిచర్ వరకు ఉక్కు ఎక్కువగా వాడుతుంటాం. స్టీల్‌కే పరిమితం కాకుండా పైన క్రోమ్‌పూతతో వస్తున్నాయి. స్నానాల గదిలో, వంటిట్లో వాడే నల్లాలు.. నీటిలోని ఉప్పు పేరుకుపోవడంతో చూడ్డానికి వికారంగా కనిపిస్తాయి. ఇలాంటి మరకల్ని తొలగించి స్టీల్ వస్తువులు మెరిసిపోవాలంటే ఆల్కాహాల్‌తో తుడవాలి. నల్లాపై మరకల్ని టూత్‌పేస్టుతో తుడిచి తొలగించవచ్చు.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# అక్టోబర్‌లో భారత్‌కు బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ రాక

**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ 2025, అక్టోబర్ రెండవ వారంలో భారత్‌లో తన తొలి అధికారిక పర్యటన చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2025, జూలైలో రెండు దేశాలు చారిత్రాత్మక సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా)పై సంతకం చేసిన తరువాత ఈ పర్యటన జరుగుతోంది. మూడేళ్లకు పైగా చర్చలు సాగిన దరిమిలా కుదిరిన ఈ ఒప్పందంలో భారత్‌యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 120 అమెరికా బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందం 2026 నుంచి అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు. బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ తన పర్యటనలో ప్రధాని మోదీతో వాణిజ్యం, సాంకేతిక, రక్షణ రంగాలపై చర్చించనున్నారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఇరు దేశాలు ముందడుగు వేస్తున్నాయి. బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ పర్యటన భారత్‌యుకె సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. ఇది ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక భాగస్వామ్యాలను విస్తరించడానికి దోహదపడనుంది. గత ఏడాది జూలైలో పదవీ బాధ్యతలు స్వీకరించిన బ్రిటిష్ ప్రధాని స్టార్మర్ భారత దేశంలో చేయబోయే తొలి పర్యటన ఇది. ఇరు దేశాల మధ్య పెట్టుబడి అవకాశాలకు ఈ పర్యటన దోహదపడునున్నదని నిపుణులు భావిస్తున్నారు.



# సింధూ జలాలపై షరీఫ్ సంచలన వ్యాఖ్యలు

**న్యూయార్క్:** ఆపరేషన్ సిందూర్, సింధూ నదీ జలాలపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంచలన ఆరోపణలు చేశారు. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని షరీఫ్ ఐక్యరాజ్య సమితివేదికగా ఆరోపించారు. భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయని.. ఇది యుద్ధ చర్యకు సమానం అంటూ రెచ్చిపోయారు. అంతటితో ఆగకుండా.. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చొరవ ప్రశంసనీయం అంటూ మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశాలకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెళ్లారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ..'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సాహసోపేత నాయకత్వ చొరవ ప్రశంసనీయం. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పింది. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయతీగా కృషి చేస్తున్నారు. ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటున్నారు. బలమైన స్థితిలో ఉన్నప్పటికీ ట్రంప్ దూరదృష్టి గల నాయకత్వంలో కాల్పుల విరమణకు పాకిస్తాన్ అంగీకరించింది. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్‌పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేది. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసింది' అని చెప్పుకొచ్చారు. అనంతరం, సింధూ జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ స్పందిస్తూ..'సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసింది. భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. కశ్మీరీల స్వీయ నిర్ణయాధికారం కోసం ఐరాస ఆధ్వర్యంలో నిష్పక్షపాత ఓటింగ్ నిర్వహించాలి. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టీటీపీ, బీఎల్ఏ వంటి విదేశీ నిధులతో నడిచే సంస్థల నుంచి నిరంతరం బాహ్య ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం' అని తెలిపారు.



**షరీఫ్ వ్యాఖ్యలకు భారత్ కౌంటర్..**

మరోవైపు షరీఫ్ వ్యాఖ్యలను భారత్ తప్పుబట్టింది. ఈ నేపథ్యంలో భారత్ స్పందిస్తూ..'పాకిస్తాన్ తనను బాధిత దేశంగా చిత్రీకరించుకుంటూ సీమాంతర ఉగ్రవాదానికి జవాబుదారీతనం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడింది. ఐరాసలో బాధిత దేశంగా నటించే పాక్ ప్రయత్నాలను అడ్డుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని భారత్ కోరింది. పాక్‌లోని ఉగ్ర స్థావరాలను తక్షణం ధ్వంసం చేయాలని డిమాండ్ చేసింది.

# అదంతా పచ్చి అబద్ధం: ఎలాన్ మస్క్





అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో డొనాల్డ్ ట్రంప్‌ను కొంతకాలం ఎలాన్ మస్క్(Elon Musk) ఇరుకునపెట్టడం తెలిసిందే. అయితే అమెరికా అధ్యక్షుడిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మస్క్.. ఒక్కసారిగా చల్లబడ్డారు. ఈ తరుణంలో మస్క్ పేరే ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కనిపించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉందని, అందుకే ఆ ఫైల్స్‌ను బయటపెట్టడం లేదంటూ ఈ ఏడాది జూన్‌లో మస్క్ సంచలన ఆరోపణలకు దిగారు. అయితే ఆ తర్వాత ఏమైందో తెలియదుగానీ.. వరుసబెట్టి చేసిన ట్వీట్లన్నింటినీ డిలీట్ చేసుకుంటూ వచ్చారాయన. ఈ తరుణంలో.. అమెరికా హౌజ్ ఓవర్‌సైట్ కమిటీ విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ఎస్టేట్ తాలుకా డాక్యుమెంట్లలో మస్క్ పేరు కనిపించింది. అందులో.. ఒక దగ్గర ఎలాన్ మస్క్ డిసెంబర్ 6న ఐల్యాండ్‌కు రావాలి అని ఉంది. దీంతో ఎప్‌స్టీన్‌కు చెందిన ప్రైవేట్ ద్వీపానికి మస్క్ వెళ్లారా? అనే ప్రశ్న మొదలైంది. అయితే.. ఎలాన్ మస్క్ ఈ ఆరోపణను ఖండించారు. అందులో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టత ఇచ్చారు. అయితే.. మస్క్ ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై ఇలా స్పందించడం ఇదేం తొలిసారి కాదు. ఇంతకు ముందు కూడా ఆయనకు, ఎప్‌స్టీన్‌కు మధ్య సంబంధాల గురించి రకరకాల ఊహాగానాలు వినిపించాయి. అయితే.. తానెప్పుడు ఎప్‌స్టీన్ ఐల్యాండ్‌కు వెళ్లలేదని మస్క్ చెబుతూ వస్తున్నారు.

మరోవైపు.. 8,544 పేజీల డాక్యుమెంట్లలో విమాన ప్రయాణాల వివరాలు, క్యాలెండర్లు, ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల వివరాలు ఉన్నాయి. కేవలం మస్క్ పేరు మాత్రమే కాదు.. అందులో ట్రంప్ సహా బిల్‌గేట్స్, ప్రిన్స్ ఆండ్రూ వంటి వారి పేర్లు కూడా ఉన్నాయి. అయితే పేర్లు ఉన్నంత మాత్రానా వాళ్లు ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల వ్యవహారంలో భాగస్వాములు అయి ఉంటారనే నిర్ధారణ లేదని దర్యాప్తు సంస్థలు మొదటి నుంచి చెబుతూ వస్తుండడం గమనార్హం.


### ఆ విగ్రహం తొలగింపు

**ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ట్రంప్‌ను ఇరకాటంలో పెట్టేందుకు ప్రత్యర్థులు రకరకాలుగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వాషింగ్టన్‌లోని నేషనల్ మాల్ దగ్గర ట్రంప్- ఎప్‌స్టీన్ చేతులు కలిపి సరదాగా ఉన్న ఓ విగ్రహాన్ని సెప్టెంబర్ 23వ తేదీన ఏర్పాటు చేశారు. Best Friends Forever అనే క్యాప్షన్ అక్కడ ఉంచారు. ఇది జనాలను విపరీతంగా ఆకర్షించింది. అయితే.. నిబంధనల ఉల్లంఘన పేరిట ఆ మరుసటిరోజే అధికారులు దానిని అక్కడి నుంచి తొలగించారు. సీక్రెట్ షేక్‌హ్యాండ్ అనే సంస్థ ఈ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.**

### ఎవరీ ఎప్‌స్టీన్..

అమెరికాలో సంచలనం సృష్టించింది జెఫ్రీ ఎప్‌స్టీన్(Jeffrey Epstein)హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణం. అమెరికన్ ఫైనాన్షియర్, ప్రముఖ ఇన్వెస్టర్ అయిన జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల ఆరోపణలతో మీటూ ఉద్యమ సమయంలో అరెస్ట్ అయ్యాడు. ఆపై 2019లో జైల్లో అనుమానాస్పద స్థితిలో మరణించగా.. ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు ప్రకటించారు. ఇదే కేసులో అరెస్టైన ఎప్‌స్టీన్ సన్నిహితురాలు గిస్లేన్ మాక్స్‌వెల్.. ప్రస్తుతం జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్(EPSTEIN FILES) అనేది ఈ కుంభకోణానికి సంబంధించిన కీలక పత్రాల వ్యవహారం. ఈ ఫైల్స్‌లో ఎప్‌స్టీన్ కాంటాక్ట్ లిస్ట్, ఫ్లైట్ లాగ్‌లు, అతనికి వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలు ఉన్నాయి. అయితే ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు ఉన్నారని ఆరోపణలూ ఉన్నాయి. చాలా ఏళ్లపాటు మైనర్ బాలికలపై ఎప్‌స్టీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడన్నది ప్రధాన ఆరోపణ. అంతేకాదు.. 90వ దశకం నుంచి అమెరికాలో ప్రముఖ ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలకు ఎప్‌స్టీన్ అమ్మాయిలను సప్లై చేశాడని, ఈ వ్యవహారంలో అతని సన్నిహితురాలు గిస్లేన్ మాక్స్‌వెల్ సహకరించారన్న అభియోగాలు ఉన్నాయి. అయితే ట్రంప్ అధికారంలోకి వచ్చాక ఆ ఫైల్స్ వివరాలు బహిర్గతం అవుతాయని అంతా భావించారు. అందుకు తగ్గట్లే.. ఎఫ్‌బీఐ, అమెరికా న్యాయవిభాగం ఆ బాధ్యతలు సంయుక్తంగా చేపట్టాయి. అయితే జులై మొదటి వారంలో యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ అనూహ్యమైన ప్రకటన చేశారు. అందులో సంచలనాత్మక వివరాలేవీ లేవని అన్నారామె. ఎప్‌స్టీన్ వద్ద 'క్లయింట్ లిస్ట్' లేదు. ఆయన బ్లాక్‌మెయిల్ చేయలేదని, ప్రాముఖ్యమైన వ్యక్తులపై నేరపూరిత ఆధారాలు లేవని" పేర్కొన్నారు. అయితే.. ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌కు ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగానే ఆ వివరాలను బయటపెట్టనివ్వడం లేదన్న విమర్శలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లే ఇద్దరూ కలిసి ఉన్న ఫొటోలు(పాతవి) నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ట్రంప్ వివాహ వేడుకలోనూ ఎప్‌స్టీన్ కనిపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడం గమనార్హం. ఈ క్రమంలో.. ఈ సెక్స్ స్కాండల్‌ను కదిలించిన అమెరికన్ విజువల్ ఆర్టిస్ట్ మరియా ఫార్మర్(ఎప్‌స్టీన్‌పై ఫిర్యాదు చేసిన తొలి వ్యక్తి.. ఈమె కేసులోనే ఎప్‌స్టీన్ అరెస్టయ్యాడు).. ట్రంప్‌ను కూడా ఎఫ్‌బీఐ సంస్థ విచారించాలని డిమాండ్ చేస్తున్నారు.

# దసరాకు ప్రభాస్ ది రాజాసాబ్ ట్రైలర్...!



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ (Raaja Saab). మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్05 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 01న విడుదల చేయబోతున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# దీపికా పదుకొణెకు మరో బిగ్ సినిమా



దీపికా పదుకొణె(Deepika Padukone) పాన్ ఇండియా రేంజ్‌ను దాటేసి ప్రపంచ స్థాయిలో అభిమానులను ఇప్పటికే తెచ్చుకుంది. రీసెంట్‌గా కల్కి2 నుంచి ఆమె తప్పుకున్నా సరే తన క్రేజ్ మాత్రం తగ్గలేదు. అట్లీ దర్శకత్వంలో నటిస్తున్న దీపిక... తాజాగా హాలీవుడ్ సినిమాలో కూడా ఛాన్స్ దక్కించుకుంది. తెరపై హీరోలకు దీటుగా యాక్షన్ సన్నివేశాలు చేస్తూ ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచే దీపికాకు హాలీవుడ్‌లో కూడా భారీగానే ఫ్యాన్స్ ఉన్నారు. 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది. దర్శకుడు డీజే కరుసో తెరకెక్కించిన ఈ చిత్రం 2017లో విడుదలైంది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ రానుంది. అందులో ఆమెకు మరోసారి ఛాన్స్ దక్కినట్లు సమాచారం.

ట్రిపుల్ ఎక్స్ స్పై యాక్షన్ చిత్రంలో హాలీవుడ్ టాప్ హీరో విన్ డీసెల్‌తో కలిసి దీపిక నటించింది. ఇందులో నినా డోబ్రేవ్, రూబీ రోజ్ తదితరులు ప్రముఖ పాత్రలలో కనిపించారు. ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్స్ రాబట్టిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ చిత్రంలో కూడా దీపికా పదుకొణె కూడా భాగం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు కూడా జరిగిపోయాయట.

ఆమె కోరిక మేరకు సినిమా షూటింగ్ కూడా ముంబైలో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తన కుమార్తెకు దగ్గరగా ఉండేందుకు దీపిక ఈ నిర్ణయం తీసుకున్నారట. అందుకు చిత్ర యూనిట్ కూడా ఓకే చెప్పేసిందట. త్వరలో దీనికి సంబంధించిన ప్రకటన కూడా రావచ్చని తెలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఓ అరుదైన గౌరవాన్ని కూడా దీపిక సొంతం చేసుకుంది. 'హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026'కు ఎంపికైన తొలి భారతీయ హీరోయిన్‌గా రికార్డ్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. హాలీవుడ్‌లో ఆమెకు ఉన్న క్రేజ్‌ను అంచనా వేసే 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' సీక్వెల్‌కు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# మంచి సినిమా చేస్తే చూడరు

## కమర్షియల్ మూవీ చేస్తే డైజెస్ట్ చేసుకోలేరు..

అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ఇటీల 'కిష్కింధకాండ' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అనుపమ, ఓ విలేఖరి వ్యాఖ్యపై ఘాటుగా స్పందించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె రియాక్షన్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఓ విలేఖరి అనుపమను ఉద్దేశించి, మీరు 'టిల్లు స్క్వేర్' లాంటి సినిమాల్లో నటించడం జీర్ణించుకోలేకపోయాం అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. ఇది విన్న అనుపమ ఒక్కసారిగా సీరియస్ అయ్యి, తీవ్ర అసహనంతో స్పందిస్తూ .. "మీరు టిల్లు స్క్వేర్ చూసి డైజెస్ట్ కాలేదంటారు... కానీ నేను 'పరదా' అనే మంచి ఫీల్ గుడ్ సినిమా చేశాను. అది మీరు చూశారా? లేదుగా! ఎందుకంటే మంచి సినిమాలు చూసేందుకు మీరు ముందుకు రారు. అలాంటి సినిమాల గురించి ఎవ్వరూ మాట్లాడరు కూడా. కానీ ఒక హాట్ టాపిక్ ఉంటే మాత్రం ఏదో ఒక కామెంట్ చేయడానికి ముందు వరుసలో ఉండిపోతారు అని అనుపమ అనడంతో విలేఖరి కాస్త అవాక్కయ్యాడు. మిగతా మీడియా ప్రతినిధులంతా కూడా కాసేపు సైలెంట్ అయ్యారు. తర్వాత అనుపమ మళ్లీ నవ్వుతూ మాట్లాడింది. అనుపమ ఇచ్చిన సమాధానానికి అభిమానుల నుంచి మాత్రం మంచి స్పందన అందుకుంది. అనుపమ నటించిన తాజా హారర్-థ్రిల్లర్ మూవీ 'కిష్కింధకాండ' ఇటీవలే విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన ఈ సినిమా, అనుపమకు నటిగా కొత్త ఊపును ఇచ్చిందనే చెప్పాలి. ఆమె పాత్రలోని పరిణతి ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. అనుపమ గత కొంతకాలంగా కమర్షియల్ పాత్రలతో పాటు, వైవిధ్యమైన కంటెంట్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. 'పరదా' వంటి హృద్యమైన సినిమాలు చేసినా, అవి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించలేకపోయాయి. కాగా, ఇదే సమయంలో ఓ స్టార్ హీరో ఇలా చేసి ఉంటే అదే వాళ్ల రొమాంటిక్ యాటిట్యూడ్ అంటారు, కానీ అమ్మాయిలపై మాత్రం ప్రశ్నల దాడి ఎందుకు?" అనే డిస్కషన్ ఇప్పుడు తెరపైకి వచ్చింది.

# షాకింగ్ అవతారంలో మోహన్‌బాబు..

నాని హీరోగా నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమా నుంచి అదిరిపోయే అప్డేట్‌ను మేకర్స్ పంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో మోహన్‌బాబు భాగం అవుతున్నారని క్లారిటీ ఇస్తూ ఒక పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రం ఆయన పవర్‌ఫుల్ విలన్ పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితమే ఇదే విషయాన్ని ఆయన కుమార్తె మంచు లక్ష్మి స్వయంగా ధృవీకరించారు. ఆమె ప్రకారం, మోహన్‌బాబు ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా శారీరకంగా కష్టపడి, కొత్త లుక్‌కి సిద్ధమయ్యారని చెప్పిన విషయం తెలిసిందే. ఇది ఆయనకు చాలా ప్రత్యేకమైన పాత్రగా భావిస్తున్నారని ఆమె చెప్పుకొచ్చారు. అయితే, తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్ చూస్తే ఆమె మాటలు నిజమనేలా ఉన్నాయి. ఒక ఏరియా డాన్‌గా మోహన్‌బాబు చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. కథ ప్రకారం, హీరో నానితో మొదట శత్రుత్వం, తర్వాత మిత్రత్వం ఏర్పడేలా పాత్ర ఉండబోతుందని సమాచారం. ఈ సినిమా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతోంది, నాని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మోహన్‌బాబు గతంలో చేసిన పాత్రలతో పోలిస్తే ఇది విభిన్నమైన, గంభీరమైన పాత్రగా ఉండబోతుందని చిత్రబృందం భావిస్తోంది. సోషల్ మీడియాలో ఓన్లీ వన్స్ ఫసక్ అనే డైలాగ్ చాలా పాపులర్ అని తెలిసిందే. "ఫసక్" అనే పదం మోహన్‌బాబు పంచ్ డైలాగ్‌గా విపరీతంగా పాపులర్ అయింది. దీని పేరుతో మీమ్స్, వీడియోలు, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఒకరకంగా ఫసక్ అనేది మోహన్‌బాబు సిగ్నేచర్ డైలాగ్‌గా మారిపోయింది. ఏకంగా కొన్ని టీవీ షోలు, సినిమాల్లో కూడా ఈ పదాన్ని రిఫరెన్స్‌గా ఉపయోగించాయి. ఇది మోహన్‌బాబు నటనా శైలి, హాస్య భావం, తెలుగు సంస్కృతిలో ఆయన స్థానం ఎంత బలంగా ఉందో చూపించే ఉదాహరణని చెప్పవచ్చు. అయితే, తాజాగా పారడైజ్ చిత్రంలో మోహన్‌బాబు




లుక్‌ను రివీల్ చేయడంతో ఆయన పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని తెలుస్తోంది. హీరో నానిని డామినేట్ చేసేలా మోహన్‌బాబు ఉన్నారంటూ.. నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# అలాంటి మూవీ కోసం వెయిటింగ్..

సినిమా రంగుల ప్రపంచం.. ఆశల పల్లకి. ఇందులో గొప్పగా రాణించాలన్న ఆశ నటీనటులకు ఉంటుంది. అందుకోసం ఉన్నత ఉద్యోగాలను, వృత్తిని పక్కనపెట్టినవారున్నారు. హీరోయిన్ అదితి శంకర్ కూడా అదే కోవకి చెందుతుంది. స్టార్ దర్శకుడు శంకర్ కూతురే అదితి. ఈమె వైద్య విద్యలో పట్టభద్రురాలు. అయినప్పటికీ సినిమాపై ఆసక్తితో కథానాయికగా రంగప్రవేశం చేసింది. విరుమాన్ చిత్రంతో సినిమా కెరీర్ మొదలుపెట్టింది. తొలి చిత్రంతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఈ తరువాత మావీరన్ చిత్రంలో నటించి పేరు తెచ్చుకుంది.

**టాలీవుడ్‌లో బోర్లాపడ్డ బ్యూటీ**

ఈమె నటించిన మూడో చిత్రం నేశిప్పాయా పూర్తిగా నిరాశపరచింది. నాలుగో చిత్రం భైరవంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే భైరవం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అలా 2022లో హీరోయిన్‌గా పరిచయమైన అదితి శంకర్ ఈ నాలుగేళ్లలో చేసిన నాలుగు చిత్రాల్లో రెండు చిత్రాలు మాత్రమే సక్సెస్ అయ్యాయి. ప్రస్తుతం ఈమె నటిస్తున్న ఐదో చిత్రం ఒన్స్ మోర్ నిర్మాణంలో ఉంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.

**మోడ్రన్ లుక్‌లో..**

అదితి శంకర్ లంగా ఓణీ ధరిస్తే పక్కింటి అమ్మాయిలా,



మోడ్రన్ దుస్తులు ధరిస్తే ఈ తరం అమ్మాయిలా కనిపిస్తుంది. ఈ అమ్మడు ఇప్పటి వరకూ పూర్తిగా మోడ్రన్ యువతి పాత్రల్లో నటించలేదనే చెప్పాలి. అయితే అలాంటి పాత్రలో నటించాలన్న ఆశ ఉందనే అభిప్రాయాన్ని తాజాగా అదితి వ్యక్తం చేసింది. ఒక సమావేశంలో అదితి శంకర్ మాట్లాడుతూ.. తండ్రిని చూసి చిన్నతనంలోనే నటినవ్వాలన్న కోరిక బలంగా కలిగిందని తెలిపింది.

**అలాంటి సినిమా చేయాలనుంది**

తన ఆశను త్రండి శంకర్‌కు చెప్పగా ముందు చదువు పూర్తి చేయమని చెప్పారంది. దీంతో తనకు ఇష్టమైన వైద్య విద్యను ఎంపిక చేసుకుని దాన్ని కంప్లీట్ చేశానంది. ఆ తరువాత తనకు నచ్చిన సినిమా రంగంలోకి అడుగు పెట్టానని, నటిగా సక్సెస్ కాకపోతే తిరిగి వైద్య వృత్తిని చేపడతానని నాన్నకు చెప్పానని పేర్కొంది. ఇప్పుడు నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నట్లు తెలిపింది. తనకు ఒక చారిత్రక కథా చిత్రంలో నటించాలన్నది ఆశ అని, అలాంటి పాత్ర కోసం ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com